

నిష్పక్షపాత వార్తల నిజరూపం
22ND ANNIVERSARY
నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 25-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 182 రూ॥ 6.00




# "ఆరోగ్య శ్రీ" వల్ల అంపశయ్య మీద "సన్న బియ్యం"పథకం?

# ఆరోగ్య శ్రీ సద్వినియోగం..సన్న బియ్యం దుర్వినియోగం!






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- ఆరోగ్య శ్రీ కోసం రేషన్ కార్డులు పొందుతున్నారు!




- సన్న బియ్యం పథకానికి చిల్లు పెడుతున్నారు!

## ఈ రెండింటి మధ్య లింక్ తీసివేస్తే ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం

- సన్న బియ్యం పథకానికి చిల్లు పెడుతున్నారు!
- ఆర్థికంగా వున్నా ఆరోగ్య శ్రీ కోసం లక్షలాది మంది అద్దదారులు!
- అర్హత లేకున్నా ఆహార భద్రత కార్డు లబ్ది దారులుగా మారుతున్నారు!
- బియ్యమే కదా అనిపిస్తుంది..లక్షల రేషన్ కార్డులతో వ్యవస్థనే ముంచేస్తున్నారు ?
- రేషన్ కార్డుల రూపంలో ఆరోగ్యశ్రీ కి అర్హతలు పొందు తున్నారు!
- సన్న బియ్యం సాక్షిగా ప్రభుత్వానికి సున్నం పెడుతున్నారు!
- రేవంత్ సర్కార్ ఆశయాలకు ఉన్నత వర్గాలు గండి కొడుతున్నారు!
- రేషన్ కార్డులున్న వాళ్లంతా పేదవాళ్ళు కాదు!
- రేషన్ కార్డులున్న వాళ్ళందరూ సన్న బియ్యం తీసుకోవడం లేదు!
- తీసుకుంటున్న వాళ్లంతా తినడం లేదు!
- బీదలు కూడా అమ్ముకుంటున్నారు!
- మార్కెట్ లో ఇతర బియ్యం కొనుక్కుంటున్నారు!
- అవే బియ్యం కొనుగోలు చేసే మిలర్లు పాలిష్ చేసి అమ్ముకుంటున్నారు!
- అవే బియ్యాన్ని మార్కెట్ లోకి వదిలి సొమ్ము చేసుకుంటున్నారు!





- ఆర్థికంగా వున్నా ఆరోగ్య శ్రీ కార్డులు ప్రత్యేకంగా అందజేస్తే చాలా మంది రేషన్ కార్డులు వదులు కుంటారు!
- రాజశేఖరరెడ్డి సీఎం గా ఉన్నంత కాలం ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ కార్డులే అమోదించే వారు?
- తర్వాత కాలంలో ఆరోగ్య శ్రీ కార్డుల జారీ నిలిపి వేశారు?
- అక్కడ మొదలైంది అసలు సమస్య!
- తెల్ల రేషన్ కార్డులు ఆరోగ్య శ్రీ లా అన్వయించడం తో అందరూ రేషన్ కార్డులు తీసుకోవడం మొదలు పెట్టారు.
- అందరికీ ఆరోగ్యం.. ఉచిత వైద్యం అమలు చేస్తే రేషన్ కార్డులు లక్షల్లో వదులుకుంటారు!
- పేదలకు ఆహారమే కాదు.. ఆరోగ్యము ముఖ్యమే!
- నిజానికి ధనవంతులకు రేషన్ కార్డులు అవసరం లేదు.

## అందరికీ ఆరోగ్యం అమలుచేస్తామని రేషన్ కార్డులు వదులుకొమ్మని పిలుపు ఇస్తే చాలు!

## ప్రభుత్వ లక్ష్యం నీరు గార్చుతున్నారు?

హైదరాబాద్, నేటిధాత్రి:

సంక్షేమ పథకాలు ఎప్పుడూ సంక్షభంలో కూరుకునే పరిస్దితి రావొద్దు. అందుకు ప్రజలు కూడా సహకరించాలి. కాని మన దేశం పేద దేశం. ప్రభుత్వం నుంచి వచ్చే ఏ సంక్షేమ పథకమైనా సరే అందరూ అందుకోవాలని చూస్తారు. అందాలని కోరుకుంటారు. అదే కొన్ని సంక్షేమ పథకాలు కూరుకుపోవడానికి కారణమౌతుంటాయి. అందులో ప్రదానంగా చెప్పుకోవాల్సినవి రెండు. ప్రజలకు అత్యంత అవరమైనవి కూడా అందుకే ఆహార భద్రత, ఆరోగ్య భద్రతను అందరూ కోరుకుంటారు. ఆరోగ్య భద్రత విషయంలో సంపన్నులైనా, మధ్య తరగతి ప్రజలైనా, పేదలైనా సరే కొన్ని సందర్భాలలో ఉచిత వైద్యం అందాలని కోరుకోవడం తప్పు లేదు. కాని ఆహార భద్రత విషయంలో సంపన్నులు కూడా ఆ సంక్షేమ పథకంలో లబ్ధిదారులు కావడమే వాటి లక్ష్యాలను నీరు గారుస్తుంది. ముఖ్యంగా మన తెలంగాణలో రేషన్ కార్డుకు, ఆరోగ్య శ్రీకార్డుకు ఒకే రకమైన విధానం అమలులో వుండడం కూడా ఆరెండు పథకాల అమలు ప్రభుత్వానికి కష్టదాయంగా మారుతుంది. ప్రభుత్వానికి నష్టాన్ని చేకూర్చుతుంది. ఆరోగ్యశ్రీ సద్వినియోగం చేసుకోవడంతో తప్పు లేదు. కాని తెలంగాణలో ఇటీవల అమలు జరుగుతున్న సన్న బియ్యం పథకం కూడా సంపన్నులు లబ్ధి పొందుతున్నారు. అయితే కేవలం ఆ పథకంలో మాత్రమే వాళ్లు లబ్ధిదారులుగా వుంటున్నారే గాని, ఆసన్న బియ్యం వాళ్లు తీసుకుంటున్నది లేదు. తింటున్నది లేదు. అమ్ముకుంటున్నారు. ఇందులో చాల మంది పేదలు కూడా వుంటున్నారు. ఇదే మన దౌర్భాగ్య. నిజానికి 1980 దశకంలో పేద ప్రజల ఆహార భద్రత కోసం రెండు రూపాయలకు కిలోబియ్యం పథకం అమలు చేయడం మొదలైంది. ఆ సమయంలో రేషన్ బియ్యం నాణ్యమైనవిగా వుండేవి. పేద ప్రజలు, మధ్య తరగతి ప్రజలు కూడా ఆ బియ్యం తినేవారు. అప్పుడు కేవలం ఒక కుటుంబానికి కేవలం 16 కిలోలు మాత్రమే వచ్చేవి. అంటే వ్యక్తికి 4కిలోలు మాత్రమే అందించేవారు. పైగా ఆ బియ్యం ఎంతో నాణ్యతగా వుండేవి. కాని ఇప్పుడు బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దాంతో పూర్తి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలనే ప్రభుత్వాలు అనుకుంటున్నాయి. అందుకు తగిన ధరలు చెల్లిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి, బాగస్వామిగా రేషన్ బియ్యం అందిస్తున్నాయి. కాని మిల్లర్లు ప్రభుత్వానికి అందించే బియ్యంలో కొంత అవకతవకలు జరుగుతున్నాయి. అవే బియ్యాన్ని ప్రజలకు పంచక తప్పని పరిస్థితులు ఎదురౌతున్నాయి. దాంతో బియ్యం అమలు ఎంత పకడ్బందీగా జరిగినా ప్రజలు వాటిని తినేందుకు ఆసక్తిగా వుండడం లేదు. కాని ఆ బియ్యం రేషన్ షాపుల నుంచి తీసుకోవడం, మార్కెట్‌లో అమ్ముకోవడం, నాణ్యమైన బియ్యం కొనుగోలు చేయడం కూడా జరిగింది. ఇప్పుడు రేవంత్ సర్కారు ఎంతో పెద్ద మనసుతో సన్న బియ్యం పేద ప్రజలకు అందజేస్తున్నారు. ఇక్కడే ఆ పథకం పక్కదారి పడుతోంది. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదన్న ఆరోపణలు ఎదుర్కొన్నది. రేవంత్ సర్కారు వచ్చిన తర్వాత పెద్దఎత్తున రేషన్‌కార్డులు జారీ చేయడం జరిగింది. తెలంగాణలో వున్న కుటుంబాలకన్నా, రేషన్ కార్డుల సంఖ్య ఎక్కువగా వుందన్న వార్తలు కూడా వున్నాయి. సరే ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని ప్రజలు తీసుకుంటున్నారా? తీసుకున్నా తింటున్నారా? అనేది కూడా ఓసారి ప్రభుత్వం ఆలోచన చేయాలి. రేషన్ కార్డు కు, ఆరోగ్యశ్రీకి ముడి పడి వుండడం వల్ల ఎంతో మంది అనర్హులు కూడా రేషన్ కార్డులు తీసుకున్నారు. అవి కూడా లక్షల్లో వున్నాయి. అలా అనర్హులు తీసుకున్న రేషన్‌కార్డులు ఏరి వేస్తే, నిజమైన లబ్ధిదారులకు మరింత మెరుగైన నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేసేందుకు అవకాశం వుంటుంది. ప్రభుత్వం తక్షణం చేయాల్సిన పని ఆరోగ్యశ్రీ పథకాన్ని, రేషన్ కార్డులకు లింక్ తప్పించాలి. ఇది ఎంతో ముఖ్యం. రేషన్ కార్డులున్న వారందరికీ ఆరోగ్య శ్రీకార్డులు ప్రత్యేకంగా అందజేయాలి. నిజానికి 2005లో అప్పటి వైఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు దారులందరికీ రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డులు అందజేశారు. ఇప్పటికీ కొన్ని లక్షల మందికి ఆ కార్డులున్నాయి. అయితే తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు ప్రజలకు ప్రత్యేకంగా ఆరోగ్య శ్రీ కార్డులు అందజేయలేక,రేషన్ కార్డులనే ఆరోగ్య శ్రీ కింద అన్వయించారు. దాంతో రేషన్ కార్డుకు అర్హత వున్నా, లేకున్నా, కొన్ని లక్షల మంది రేషన్ కార్డులు తీసుకుంటూ వస్తున్నారు. పైగా ప్రతి ఒక్కరూ రేషన్ తప్పకుండా తీసుకోవాలనే నిబంధనను తెచ్చారు. దాంతో రేషన్ బియ్యం అవసరం వున్నా, లేకున్నా అందరూ రేషన్ బియ్య ం తీసుకుంటున్నారు. శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు అన్నట్లు గతంలో లబ్ధిదారులు బియ్యం తీసుకోకపోయినా, డీలర్లు తీసుకున్నట్లు లెక్కలు రాసుకునేవారు. దాంతో అలా ఆ పథకం పక్క దారి పట్టేది. డీలర్లు సొమ్ము చేసుకునేవారు. మిల్లర్లకు అమ్ముకునేవాళ్లు. అలా బియ్యం పథకం పక్క దారి పడుతుందన్న ఆలోచనతో ప్రభుత్వం రేషన్ కార్డు దారులు ఖచ్చితంగా బియ్యం తీసుకోవాలన్న నిబంధన తెచ్చారు. దాంతో బియ్యం పక్క దారి పట్టదని అనుకున్నారు. కాని డీలర్లు ఊరుకుంటారా? రేషన్ కార్డుదారులతో వేలి ముద్రలు వేయించుకోవడం లబ్ధిదారులకు ఎంతో కొంత చేతుల్లో పెట్టడం అలవాటు చేసుకున్నారు. ప్రస్తుతం సన్న బియ్యం అమలుచేస్తున్నా పేదలు మాత్రమే బియ్యం తీసుకుంటున్నారు. ఇతరులు అమ్ముకుంటున్నారు. కొంత మంది రేషన్ షాపు నుంచి బియ్యం తెచ్చుకొని బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. కేవలం భవిష్యత్తులో అవసరమయ్యే ఆరోగ్య శ్రీ అర్హత కోసం, నెల నెల ప్రభుత్వ బియ్యాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని నిండా ముంచేస్తున్నారు. ఇలా పథకం అమలు వల్ల ఏటా కొన్ని వేల కోట్లు ప్రభుత్వానికి నష్టం ఏర్పడుతుంది. సంక్షేమం విషయంలో ప్రభుత్వాలు ఎంత ఖర్చునైనా భరిస్తూనే వుంటాయి. కాకపోతే ఇలా దుర్వినియోగం జరడం వల్ల ప్రజలకే నష్టం. అందువల్ల ప్రభుత్వం రేషన్ కార్డులు వున్నా లేకున్నా, పేద , మధ్య తరగతి ప్రజలను గుర్తించి, ఆరోగ్య శ్రీ కార్డులు అందజేయడం ఎంతో అవసరం. అప్పుడు ధనవంతులై వుండి, రేషన్‌కార్డులు కలిగి వున్నవారు ఆహార భద్రత కార్డులు స్వచ్ఛందంగా వదులుకునే అవకాశం వుంది. రేషన్ కార్డు, ఆరోగ్య కార్డు రెండూ జోడించడం వల్ల ప్రభుత్వానికి మూడు రకాల నష్టాలు ఏర్పడుతున్నాయి. ఓ వైపు సన్న బియ్యం దుర్వినియగమౌతున్నాయి. మరో వైపు ఆరోగ్య శ్రీనిధులు ఖర్చు చేయక తప్పడం లేదు. వీటకి తోడు సిఎం. రిలీఫ్ ఫండ్‌లు పెద్దఎత్తున ఖర్చు చేయక తప్పడం లేదు. ఆరోగ్యశ్రీలో లేని వైద్యానికి అయ్యే ఖర్చుల రికవరీ కోసం ధనవంతులే ఎక్కువగా సిఎం. రిలీఫ్ ఫండ్‌ను పొందుతున్నారు. సామాన్య ప్రజలే చేతుల్లో నుంచి డబ్బులు ఖర్చు చేసుకొని వైద్యం చేయించుకుంటున్నారు. పేద ప్రజలకు ఏ నాయకుడు సాయం చేయరు. పేదలు నాయకుల వద్దకు వచ్చి సిఎం. రిలీఫ్ ఫండ్ కావాలని అడగలేరు. ఇప్పటికీ చాలా మంది పేదలకు సిఎం. రిలీఫ్ పండ్ అంటే ఏమిటో కూడా తెలియదు. ఆరోగ్య శ్రీలో లేని అనేక వైద్యాలకు పేదలు ఇప్పటికీ ఇల్లూ వాకిలి అమ్ముకుంటున్నారు. ఆస్థులు తాకట్టు పెట్టుకొని అప్పులు చేసుకుంటున్నారు. వైద్యం చేయించుకుంటున్నారు. ఎప్పుడైతే ధనవంతులు రేషన్‌కార్డు దారులయ్యారో అప్పటి నుంచి అటు ఆరోగ్య శ్రీ వాడుకుంటున్నారు. లేకుంటే నాయకులతో వున్న పరిచయాలతో సిఎం. రిలీఫ్ పండ్ కూడా వినియోగించుకుంటున్నారు. ఎటొచ్చి పేద వర్గాలు నష్టపోతున్నారు. అనర్హులైన ధనిక వర్గాలు బాగుపడుతున్నాయి. అందువల్ల ప్రభుత్వం రేషన్ కార్డుకు, ఆరోగ్య శ్రీ కార్డుకు లింక్ లేకుండా చేయాలి. రేషన్‌కార్డు కేవలం బియ్యం కోసమే అనేది అమలు చేయాలి. పేదలను గుర్తించి ఆరోగ్య శ్రీ కార్డులు జారీ చేయాలి. అప్పుడు అటు బియ్యం దుర్వినియోగం కాదు. ఆరోగ్య శ్రీ దుర్వినియోగం అయ్యే అవకాశం వుండదు. ఆసుపత్రి వర్గాలు కూడా ఆరోగ్య శ్రీని దుర్వినియోగం చేయవు. ప్రజల ఆరోగ్యం ముఖ్యమే. నిజమైన పేదలకు న్యాయం జరగడమే అసలైన సంక్షేమం.



నిష్పక్షపాత వార్తల నిజమైనశీలం
22ND ANNIVERSARY
నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 25-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 182 రూ॥ 6.00



# యోగి ఆదిత్యనాథ్‌కు మళ్లీ యూపీ సారథ్యం!



## నేటిధాత్రి తో హోంశాఖ మంత్రి బండిసంజయ్

### సర్వేలు స్పష్టం చేస్తున్నాయి : బండి



66.2% యోగి ఆదిత్యనాథ్‌కి మద్దతు

24.4% అఖిలేష్ యాదవ్‌కు మద్దతు

66.6% ఎన్‌డీఏకు మద్దతు

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- హోంశాఖ మంత్రి బండిసంజయ్ దృఢవిశ్వాసం
- స్పష్టం చేస్తున్న సర్వేలు
- 66.2% ప్రజల మద్దతు బుల్డోజర్ బాబాకే
- అఖిలేష్ యాదవ్‌కు కేవలం 24.4% మంది మాత్రమే మద్దతు
- ముస్లిం ఓటర్ల మనోగతంలో వస్తున్న మార్పు
- శాంతిభద్రతలు, మౌలిక సదుపాయాలు... యోగికి సానుకూలం
- నిరుద్యోగ సమస్య ప్రతికూలం కావచ్చు
- కాక్రోచ్ ఉద్యమం ప్రభావం కొంతమేర వుండే అవకాశం
- కీలకమైన పశ్చిమ యూపీలో ఎన్‌డీఏకు అనుకూల పవనాలు
- అజాంఖాన్ కోట రాంపూర్‌లో ఇప్పటికే బీజేపీ పాగా
- ఎస్పీతో అరాచక, గూండా పాలన తథ్యమని బీజేపీ ప్రచారం
- అఖిలేష్ పట్ల ముస్లింలలోనూ అసంతృప్తి
- ముస్లిం ఓట్లను చీల్చనున్న ఎంఐఎం

హైదరాబాద్, నేటిధాత్రి:

రానున్న 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ నేటిధాత్రి తో అన్నారు. ఆయన అన్నవిధంగానే యూపీలో బీజేపీ నేతఅత్వంలోని ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బలమైన అవకాశాలు ఉన్నాయని పలు తాజా సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ (ఎస్.పి) అధినేత అఖిలేష్ యాదవ్ కూడా క్షేత్రస్థాయి పోరాటాన్ని ముమ్మరం చేస్తూ గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.పలు జాతీయ మీడియా సంస్థలు మరియు ఏజెన్సీలు అక్టోబర్ 2026లో నిర్వహించిన సర్వేల ప్రకారం రాష్ట్రంలో బీజేపీ స్పష్టమైన ఆధిక్యతతో కనిపిస్తోంది.అక్టోబర్ 16, 2026న విడుదలైన ఈ సర్వే ప్రకారం,ఒకవేళ ఇ ప్పుడే ఎన్నికలు జరిగితే 66.6% మంది ఓటర్లు బిజెపి నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమికి మద్ద తు ఇస్తామని తెలిపారు. అలాగే 66.2% మంది తదుపరి ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ వైపే మొగ్గు చూపారు. ఆన్‌లైన్‌లో విస్తఅతంగా ప్రచారంలో ఉన్న కొన్ని సర్వేల అంచనాల ప్రకా రం, మొత్తం 403 స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో బీజేపీ దాదాపు 256 సీట్లను గెలుచుకుని సౌకర్యవంతమైన మెజారిటీతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. యోగి ప్రభుత్వ హయాంలో మెరుగైన శాంతిభద్రతలు, మౌలిక వసతుల కల్పన మరియు పరిపాలన విధానాలు బీజేపీకి ప్రధాన బలంగా నిలిచాయని సర్వేలో పాల్గన్న మెజారిటీ ప్రజలు అభి ప్రాయపడ్డారు.

### ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విపక్ష కూటమి

లోక్‌సభ ఎన్నికల ఊపుతో ఉన్న సమాజ్‌వాదీ పార్టీ, 2027 ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగాతీసుకుంది. అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమి గట్టి సవాలు విసురుతోంది.అక్టోబర్ 2026 నాటి సర్వేల ప్రకారం ఎస్పీ-కాంగ్రెస్ కూటమికి 26.4% మంది మద్దతు లభించింది. ముఖ్యమంత్రి రేసులో అఖిలేష్ యాదవ్ 24.4% మంది మద్దతుతో రెండో స్థానంలో నిలిచారు. వివిధ రాజకీయ విశ్లేషకుల అంచనాల ప్రకారం ఎస్పీ కూటమికి 135 నుండి 170 వరకు స్థానాలు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగం సమస్యను అఖిలేష్ యాదవ్ ప్రధానంగా టార్గెట్ చేస్తున్నారు. యోగి ఆదిత్యనాథ్‌ను గద్దె దించితేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని, తాము కలలను నమ్ముకోకుండా క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా పోరాడుతున్నామని అక్టోబర్ 23, 2026న మీడియాకు ఇచ్చిన ప్రకటనలో ఆయన స్పష్టం చేశారు.అధికార పక్షానికి గట్టి పోటీ ఇచ్చేందుకు వీలుగా బూత్ స్థాయి యంత్రాంగాన్ని బలోపేతం చేయడం మరియు స్థానిక సమస్యలపై ప్రతిపక్ష కూటమి ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

### యోగికి తిరుగులేదు

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సర్వేల ప్రకారం యోగి ఆదిత్యనాథ్ తిరుగులేని ఆధిక్యంలో ఉన్నప్పటికీ, నిరుద్యోగం వంటి కీలక సమస్యలు ఓటర్ల తీర్పును ప్రభావితం చేసే అవకాశం ఉంది. రానున్న నెలల్లో అభ్యర్థుల ఎంపిక, ప్రాంతీయ సమీకరణాలు మరియు కూటముల వ్యూహాలు ఈ రాజకీయ చిత్రాన్ని మరింత స్పష్టం చేస్తాయి.ఇదిలావుండగా రానున్న అసెంబ్లీ ఎన్నికలపై కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం మరియు విపక్షాల ఆందోళనల ప్రభావం పడే అవకాశం వుందని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే ఇది ఎన్నికల ఫలితాలను ఏ మేరకు మారుస్తుందనే దానిపై భిన్నమైన విశ్లేషణలు ఉన్నాయి. యువత నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, మరియు ఎన్నికల సంస్కరణల వంటి అంశాలపై ఈ ఉద్యమం ప్రధానంగా సాగుతోంది. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో యువ ఓటర్ల సంఖ్య చాలా ఎక్కువ. వీరు నిరుద్యోగంపై తీవ్ర అసంతఅప్తితో ఉంటే, రా బోయే అసెంబ్లీ ఎన్నికల్లో అది అధికార బీజేపీకి కొంతమేర ప్రతికూలంగా మారే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఈ ఉద్యమానికి బహిరంగంగానే మద్దతు ప్రకటించారు.సీజేపీ లేవనెత్తుతున్న నిరుద్యోగ మరియు విద్యా సంస్కరణల అంశాలను అఖిలేష్ యాదవ్ తన ప్రచార అస్త్రాలుగా మలచుకుంటున్నారు. ఇటీవలే లక్నోలో సీజేపీ ప్రతినిధి అశుతోష్ రంకా, అఖిలేష్ యాదవ్‌తో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. విపక్షాలు ఈ యువత ఆక్రోశాన్ని ఓట్లుగా మార్చుకోవడానికి క్షేత్రస్థా యిలో తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అయితే సీజేపీ నేరుగా ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీకాదు, ఇదొక ప్రెషర్ గ్రూప్ (ఒత్తిడి తెచ్చే వ్యవస్థ) మాత్రమే. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, సీజేపీ ప్రస్తుతానికి పట్టణ ప్రాంతాల్లోనే బలంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో బూత్ స్థాయి యంత్రాంగం దీనికి లేదు. ఈ ఉద్యమం 2027 నాటి రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకును పూర్తిగా దెబ్బతీయలేకపోవచ్చు కానీ, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అసంతృప్తిని పెంచి 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి పెద్ద సవాలుగా మారే అవకాశం ఉందని భావిస్తున్నారు.

### బుల్డోజర్ బాబాగా తిరుగులేని చరిష్మా

ఢిల్లీ వేదికగా అక్టోబర్ 2026లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా డిమాండ్‌తో విపక్షాలు, సీజేపీ కలిసి చేస్తున్న "జంతర్ మంతర్ 2.0" ఆందోళనల ప్రభావం ఖచ్చితంగా ఉత్తరప్రదేశ్ రాజకీయ వేడిని పెంచింది. అయినప్పటికీ, యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి ఉన్న గట్టి సంస్థాగత నిర్మాణం మరియు శాంతిభద్రతల ఇమేజ్ కారణంగా బీజేపీ ఈ ప్రభావాన్ని ఎంతవరకు తట్టుకుంటుందనేది చూడాలి. ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు దక్కిన "బుల్డోజర్ బాబా" అనే పేరు, రాష్ట్రంలో ఆయనకు ఉన్న తిరుగులేని రాజకీయ చరిష్మాకు ఒక శక్తి వంతమైన బ్రాండ్‌గా మారింది. నేరస్థులు, మాఫియా ముఠాలు మరియు అక్రమార్కుల ఆస్తులపైబుల్డోజర్లతో దాడులు చేయించి కూల్చివేయడం ద్వారా ఆయన ఈ గుర్తింపును సాధించారు. రా ష్ట్రంలో మాఫియా రాజ్, గుండాయిజంపై యోగి ప్రభుత్వం అనుసరించిన 'జీరో టాలరెన్స్' విధానం ప్రజల్లో ఆయనపై నమ్మకాన్ని పెంచింది. మహిళల రక్షణ, సాధారణ ప్రజల భద్రత విషయంలో ఆయన తీసుకున్న కఠిన నిర్ణయాలు బీజేపీకి ప్రధాన ఓటు బ్యాంకుగా మారాయి. ఉత్తరప్రదేశ్‌లోనే కాకుండా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో కూడాయోగి ఆదిత్యనాథ్ మోడల్ బుల్డోజర్ విధానాన్ని బీజేపీ నేతలు విస్తఅతంగా ప్రచారానికి వాడుతున్నారు.అక్టోబర్ 2026 నాటి తాజా న్యూస్18 మెగా సర్వే ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లో 66.2% మంది ఓటర్లు తదుపరి ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్‌కే మళ్లీ జై కొట్టారు. ఇది ఆయన చరిష్మా ఎంత బలంగా ఉందో చూపిస్తున్నది. బుల్డోజర్ యాక్షన్‌తో పాటు ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం, పెట్టుబడుల ఆకర్షణ వంటి అభివఅద్ధి పనులు కూడా ఆయన చరిష్మాను మరింత పెంచాయి.బుల్డోజర్ చరిష్మా అధికార పక్షానికి బలంగా మారినప్పటికీ, ఇది తీవ్రమైన న్యాయపరమైన మరి యు రాజకీయ వివాదాలకు కూడా దారితీసింది. ఎటువంటి ముందస్తు నోటీసులు, చట్టపరమైన ప్రక్రియలు లేకుండా ఇళ్లను కూల్చివేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. అక్రమ కూల్చివేతలపై కోర్టులు విధించిన ఆంక్షలు యోగి ప్రభుత్వ వ్యూహానికి కొంత బ్రేక్ వేసాయి.అఖిలేష్‌యాదవ్ నేతఅత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మరియు ఇతర విపక్షాలు ఈ బుల్డోజర్ వి ధానాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా అభివర్ణిస్తున్నాయి. ఇది కేవలం ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేస్తున్న దాడిగా వారు ప్రచారం చేస్తున్నారు.రాష్ట్రంలో నిరుద్యోగం, యువత ఆందోళనలు వంటి సవాళ్లు ఉన్నప్పటికీ, "బుల్డోజర్ బాబా" అనే కఠినమైన, అవినీతి రహిత పాలకుడి ఇమేజ్‌యోగి ఆదిత్యనాథ్‌కు క్షేత్రస్థాయిలో ఒక కవచంలా పనిచేస్తోంది. రాబోయే 2027 ఎన్నికల్లో బీజేపీని గట్టెక్కించడానికి ఈ చరిష్మానే పార్టీకి అతిపెద్ద అస్త్రంగా మారనుంది.

### యోగి కఠినవైఖరికే మద్దతు

2027 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే యోగి అండగా నిలిచిన శక్తులపై "ఓట్ల బుల్డోజర్" నడుపుతామని అఖిలేష్ ఇచ్చిన నినాదం ప్రతిపక్ష క్యాడర్‌లో ఎంతవరకు క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపిందో తెలియదు కానీ,మెజారిటీ ఓటర్లు విపక్షాల ఆందోళనలను పెద్దగా పట్టించుకోవడం లేదని, యోగి కఠిన వైఖరికే మద్దతు ఇస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి. విపక్షాలు బుల్డోజర్ ఇ మేజ్‌పై దాడి చేస్తున్నప్పుడు, బీజేపీ నేతలు (కేశవ్ ప్రసాద్ మౌర్య వంటి వారు) స్పందిస్తూ, విప క్షాలు వస్తే మళ్లీ పాత "గుండా రాజ్, అరాచకత్వం" వస్తుందని ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఈ ప్రచారం విపక్షాల ఆందోళనల తీవ్రతను తగ్గిస్తోంది.బుల్డోజర్ నడపడానికి గుండె ధైర్యం, మేధస్సు ఉండాలని, నేరస్థుల ముందు మోకరిల్లే అఖిలేష్ యాదవ్‌కు అది సాధ్యం కాదని యోగి ఆదిత్యనాథ్ తిప్పికొట్టడం ప్రజల్లో ఆయన 'స్ట్రాంగ్ లీడర్' ఇమేజ్‌ను మరింత బలపరిచింది. నేరస్థుల పై కఠినంగా వ్యవహరించాలనే ఆలోచన ఉన్న మెజారిటీ ప్రజలు విపక్షాల విమర్శలను పెద్దగాపట్టించుకోవడం లేదు. అయితే, చట్టవిరుద్ధమైన కూల్చివేతలకు గురైన వర్గాలు మరియు ప్రభు త్వ వ్యతిరేక ఓటర్లు మాత్రం అఖిలేష్ యాదవ్ వాదనతో ఏకీభవిస్తున్నారు. కాబట్టి, ఈ "బుల్డోజర్ రాజకీయం" 2027 ఎన్నికలలో ఓట్లను పూర్తిగా ఒకే వైపు తిప్పలేకపోయినా, సమాజాన్ని రెండు స్పష్టమైన రాజకీయ పక్షాలుగా విడగొట్టడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

### అఖిలేష్‌పై అసంతృప్తి

ఉత్తరప్రదేశ్ జనాభాలో దాదాపు 20% వరకు ఉన్న ముస్లిం ఓటర్లు రాబోయే 2027 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత నిర్ణయాత్మక శక్తిగా మారనున్నారు.గత 2022 అసెంబ్లీ ఎన్నికలలో దాదాపు 75% నుండి 80% మంది ముస్లింలు సమాజ్‌వాదీ పార్టీకి ఏకపక్షంగా మద్దతు ఇచ్చారు.2024లోక్‌సభ ఎన్నికల్లో ఎస్‌పీ-కాంగ్రెస్ సాధించిన విజయంతో, ఈ కూటమి మాత్రమే బీజేపీని ఓ డించగలదని ముస్లిం ఓటర్లు బలంగా నమ్ముతున్నారు. 2027 లోనూ ఓట్లు చీలిపోకుండా ఈ కూటమికే ఓటు వేయాలనే ఆలోచన మెజారిటీ ఓటర్లలో ఉంది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ "బుల్డోజర్ మోడల్" తమ వర్గాన్ని ఎక్కువగా లక్ష్యంగా చేసుకుంటోందని ముస్లిం సమాజం తీవ్ర అసంతఅప్తితో ఉంది. దీనికి వ్యతిరేకంగా నిలబడుతున్న అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా తమ రక్షణను వెతుక్కుంటున్నారు.ముస్లిం ఓటర్లు క్షేత్రస్థాయిలో ఎస్పీ వైపు ఉన్నప్పటికీ, అఖిలేష్ యాదవ్ అనుసరిస్తున్న కొన్ని రాజకీయ వ్యూహాలపై ముస్లిం మత పెద్దలు, మేధావుల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.హిందూ ఓటర్లు దూరం కాకూడదనే ఉద్దేశం తో అఖిలేష్ యాదవ్ ముస్లిం సమస్యలపై (మసీదుల వివాదాలు, హిజాబ్ లేదా నమాజ్ ఆంక్షలువంటివి) లౌడ్‌గా మాట్లాడటం లేదని, కేవలం "పీడీఏ" (వెనుకబడిన వర్గాల) నినాదంతో సరిపెడుతున్నారని కొందరు అసంతఅప్తి వ్యక్తం చేస్తున్నారు.తాము కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే మిగిలిపోతున్నామని, జనాభాకు తగిన గుర్తింపు రావడం లేదని మత పెద్దల నుంచి వాయిస్ వినిపిస్తోంది. కాంగ్రెస్ మైనారిటీ విభాగం కూడా కూటమిలో కనీసం 100 స్థానాలను ముస్లిం అభ్యర్థులకే కేటాయించాలని అక్టోబర్ 2026లో గట్టిగా డిమాండ్ చేసింది. అఖిలేష్ యాదవ్ తమపార్టీ నుండి ఒక ముస్లిం నాయకుడిని డిప్యూటీ సీఎం లేదా సీఎం ఫేస్‌గా ప్రకటించాలనే డి మాండ్లు కూడా వస్తున్నాయి.

### అఖిలేష్ కొంప ముంచనున్న ఎంఐఎం?

ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) అధినేత అసదుద్దీన్ ఓవైసీ రాబోయే ఎన్నికల్లో 200 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయడానికి లేదా ఇతర చిన్న పార్టీలతో కూటమి కట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు."మేము నెహ్రూ, గాంధీ, లేదా యాదవ్ కుటుంబాలను మా నాయకులుగా అంగీకరించం" అంటూ ఓవైసీ అక్టోబర్ 2026లో రాంపూర్ వేదికగా పిలుపునిచ్చారు. ముస్లిం యువత స్వతంత్రంగా ఎదగాలని ఆయన కోరుతున్నారు.ఓవైసీ ప్రసం గాలు ముస్లిం యువతను ఆకర్షిస్తున్నప్పటికీ, ఎంఐఎంకు ఓటు వేస్తే అది ప్రతిపక్ష ఓట్లను చీల్చి,పరోక్షంగా బీజేపీ గెలుపునకు సహాయపడుతుందనే (విన్నర్-టేకర్) భయం సాధారణ ముస్లిం ఓటర్లలో బలంగా ఉంది.ముస్లిం సమాజంలో బలమైన పట్టున్న సీనియర్ నేత ఆజం ఖాన్ జైలులో ఉండటం, ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న చట్టపరమైన ఇబ్బందులపై పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని ముస్లింలలో తీవ్ర సానుభూతి ఉంది. అఖిలేష్ యాదవ్ ఆజం ఖాన్ కుటుంబానికి పూర్తి అండగా నిలబడలేదనే భావన కొన్ని చోట్ల ఉన్నప్పటికీ, చివరకు రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్పీ-కాంగ్రెస్ కూటమినే ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి.

### ఆజంఖాన్‌పై ముస్లిం మేధావుల్లో వ్యతిరేకత

ఆజం ఖాన్ గతంలో చేసిన వివాదాస్పద పనులు, అధికార దుర్వినియోగం మరియు శైలిని ముస్లిం సమాజంలోని మేధావులు, మత పెద్దలు తీవ్రంగా తప్పుబడుతున్నారు.ఆజం ఖాన్ తన హయాంలో ఢిల్లీ జమా మసీద్ షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారీ వంటి ప్రముఖ ముస్లిం మత పెద్దలతో ఘర్షణకు దిగడం, వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలు ముస్లిం సమాజంలో పెద్ద ఎత్తున అసంతృప్తిని మిగిల్చాయి.బరేలీకి చెందిన ప్రముఖ సూఫీ మత పెద్ద మౌలానా షహాబుద్దీన్ రిజ్వీ వంటి వారు బహిరంగంగానే ప్రకటనలు చేస్తూ, "ముస్లింలు ఇప్పుడు ఆజం ఖాన్ మాటలను వినడం లేదు, ఆయన వల్ల సమాజానికి ఎటువంటి మేలు జరగలే దు" అని స్పష్టం చేశారు. ఆజం ఖాన్ కుటుంబం చేసిన కొన్ని చట్టవిరుద్ధ పనుల వల్ల ముస్లింల ఇమేజ్ దెబ్బతిన్నదని కొందరు భావిస్తున్నారు.ఆజం ఖాన్ బలమైన పట్టున్న రాంపూర్ అసెంబ్లీ స్థానంలో గత ఉపఎన్నికలో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించడం గమనార్హం. ముస్లిం ఓటర్లలో ఒక వర్గం ఆజం ఖాన్ రాజకీయాల పట్ల విసుగు చెందడం వల్లే ఓటింగ్ శాతం తగ్గడం లేదా బీజేపీ వైపు మారడం జరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు.

### పశ్చిమ యూపీలో సమీకరణలకు కీలకం

పశ్చిమ ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో జాట్-ముస్లిం సమీకరణాలు అత్యంత కీలకమైన సామాజిక శక్తులు. ఈ రెండు వర్గాల ఓట్లు ఏకమైతే ఏ పార్టీకైనా విజయం సులువవుతుంది, కానీ ఇవి చీలిపోతే సమీకరణాలు పూర్తిగా మారిపోతాయి. రానున్న 2027 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ యూపీలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. గతంలో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ ప్రారంభించిన 'అజ్గర్' (అహిర్, జాట్, గుర్జర్, రాజ్‌పుత్) మరియు 'మజ్గర్' (ముస్లింలనుకలుపుకుని) సిద్ధాంతాల ద్వారా పశ్చిమ యూపీలో జాట్లు, ముస్లింలు ఒకే కూటమిగా దశాబ్దాల పాటు కలిసి నడిచారు. వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థపై ఈ రెండు వర్గాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉండేవి. 2013లో జరిగిన ముజఫర్‌నగర్ ఘర్షణలు ఈ రెండు సామాజిక వర్గాల మధ్య ఉన్న బంధాన్ని పూర్తిగా దెబ్బతీశాయి. దీనివల్ల తీవ్రమైన హిందూ-ముస్లిం ధ్రువీకరణ జరిగి, జాట్ ఓటర్లు పెద్ద ఎత్తున బీజేపీ వైపు మొగ్గు చూపారు. ఇది 2014, 2019 లోక్‌సభ ఎన్నికలతో పాటు 2017 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఏకపక్షంగా క్లీన్ స్వీప్ చేయడానికి కారణమైంది.2020-21 లో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన సాగు చట్టాల ఉద్యమం పశ్చిమ యూపీలో సరికొత్త మార్పు తెచ్చింది. రాకేష్ తికాయత్ వంటి రైతు నాయకులు,రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డీ) అధినేత జయంత్ చౌదరి కలిసి నిర్వహించిన "భాయిచారా సమ్మేళనాలు" జాట్లు, ముస్లింల మధ్య ఉన్న పాత పగలను తుడిచిపెట్టడానికి దోహదపడ్డాయి.2022 అసెంబ్లీ ఎన్నికల్లో అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మరియు ఆర్ఎల్‌డీ కూటమిగా పోటీ చేయడం వల్ల ముస్లిం-జాట్ ఓట్లు మళ్లీ కలిసి, ఆ కూటమికి పశ్చిమ యూపీలో మంచి సీట్లు సాధించిపెట్టాయి.రాబోయే 2027 ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ యూపీ రాజకీయ చిత్రం మళ్లీ ఊహించని మలుపు తిరిగింది. జయంత్ చౌదరి నేతఅత్వంలోని ఆర్ఎల్డీ, సమాజ్‌వాదీ పార్టీని వీడి ప్రస్తుతం అధికార ఎన్‌డీఏ కూటమిలో చేరింది. కేంద్ర ప్రభుత్వం చౌదరి చరణ్ సింగ్‌కు "భారత రత్న" ప్రకటించిన తర్వాత ఈ సమీకరణం మరింత బలపడింది.ఆర్ఎల్‌డీ, బీజేపీతో చేరడంతో జాట్ ఓట్లు మళ్లీ అధికార పక్షం వైపు ఏకీకృతం అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆర్ఎల్డీతో ఉన్న ముస్లిం ఓటర్లు మాత్రం ఈ కూటమిని అంగీకరించకుండా ప్రతిపక్ష ఎస్‌పీ-కాంగ్రెస్ వైపే నిలబడాలని భావిస్తున్నారు. బీజేపీ-ఆర్ఎల్‌డీ కూటమి పశ్చిమ యూపీలోని ముస్లిం ప్రాబల్యం ఉన్న స్థానాల్లో సంప్రదాయేతర వ్యూహాలతో ఎస్పీ ఓటు బ్యాంక్‌ను దెబ్బతీయాలని చూస్తోంది. మరోవైపు అఖిలేష్ యాదవ్, జయంత్ చౌదరి మధ్య ఇటీవల చోటుచేసుకున్న "చవాణీ - రూపాయి" రాజకీయ వ్యాఖ్యల యుద్ధం పశ్చిమ యూపీలో ప్రచార వేడిని మరింత పెంచింది.జాట్ ఓటర్లు ఆర్ఎల్డీ ద్వారా బీజేపీ వైపు వె ళు తుండటంతో, దాన్ని తిప్పికొట్టడానికి అఖిలేష్ యాదవ్ సరికొత్త సామాజిక సమీకరణాన్ని తెరపైకి తెచ్చారు.పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో జాట్ ఓట్ల లోటును పూడ్చడానికి సమాజ్‌వాదీ పార్టీ "గుర్జర్-ముస్లిం" సమీకరణంపై దఅష్టి పెట్టిం ది. మీరట్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, బాగ్పత్ వంటి జిల్లాల్లో గణనీయంగా ఉన్న గుర్జర్ మరియు ఇతర ఓబీసీ ఓటర్లను, ముస్లిం ఓటర్లతో కలపడం ద్వారా బీజేపీ-ఆర్ఎల్‌డీ కూటమికి గట్టి పోటీ ఇవ్వాలని ఎస్పీ-కాంగ్రెస్ కూటమి వ్యూహాలు రచిస్తోంది.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



ఆదివారం 25-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 182 రూ॥ 6.00




## ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వైద్యం!

- పీఎం రాహత్ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలి
- గోల్డెన్ అవర్‌లోనే చికిత్స అందించాలి: సీఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్, నేటిధాత్రి:
రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందించేందుకు పీఎం రాహత్ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద ఒక్కో బాధితుడికి రూ.1.5 లక్షల వరకు వైద్య చికిత్స అందించవచ్చని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో చికిత్స ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సూచించారు.
రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో వెయ్యికి పైగా ఆసుపత్రులు ఉండగా, పీఎం రాహత్‌లో ఇప్పటివరకు 469 మాత్రమే నమోదయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన ఆసుపత్రులను కూడా నమోదు చేయించాలని సీఎస్ ఆదేశించారు. ఈ పథకం ద్వారా ఏటా కనీసం రూ.100 కోట్ల మేర వైద్య సహాయం అందించే అవకాశం ఉందని, ఆరోగ్యశ్రీపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. చికిత్సతోపాటు పోలీసు దర్యాప్తు, పథకం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

## సూపర్ ఎల్‌నినో ముప్పు.. నీటిని పొదుపు చేయండి!

- తాగునీటికి ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి
- భూగర్భజలాలు లేని చోట మోటార్లు వాడొద్దు: భట్టి విక్రమార్క



కొదుమూరు, నేటిధాత్రి:
సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించారు. చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ పొదుపుగా వినియోగించాలని సూచించారు. చింతకాని మండలం కొదుమూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశువులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా చూడాలని, ఆహార కొరత నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

### విద్యుత్ డిమాండ్‌పై ముందస్తు చర్యలు

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 2023లో 15,493 మెగావాట్లు ఉండగా, 2026 నాటికి 20,018 మెగావాట్లకు పెరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర విద్యుత్ సరఫరాకు శాఖ ముందస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లలో సుమారు 15 లక్షల పంపుసెట్లకు భూగర్భజలాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. నీటి లభ్యత లేని ప్రాంతాల్లో మోటార్లను వినియోగించకుండా రైతులు జాగ్రత్త పడాలని సూచించారు. నీటి వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు.

## సీఎం ఇంట్లో ఏసీ కూడా పనిచేయదు!

- గ్రామాల్లో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయండి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి: ఎంపీ రఘునందన్‌రావు



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో విద్యుత్ కోతల నివారణకు గ్రామాల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఎంపీ రఘునందన్‌రావు సూచించారు. నిర్లక్ష్యం కొనసాగితే సచివాలయంలో సీఎం లిఫ్ట్, ఇంట్లో ఏసీ కూడా పనిచేయని పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఇంటిపై రెండు కిలోవాట్ల సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు కేంద్రం 60 శాతం సబ్సిడీ ఇస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కనీసం 50 శాతం ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తేనే పంచాయతీ నిధులు ఇస్తామని ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు.

### కాలువల నిర్మాణం ఏదీ?

మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు కాలువలు నిర్మించలేదని రఘునందన్‌రావు విమర్శించారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులకు కాంట్రాక్టర్లతో సాన్నిహిత్యం ఉందని ఆరోపిస్తూ, దుబ్బాకకు సాగునీరు అందించే కాలువలు ఎవరు తవ్వుతారని ప్రశ్నించారు.

# జర్నలిస్టుల ఇళ్ల కల సాకారం చేస్తాం!

### న్యాయ చిక్కులు లేని స్థలాల కేటాయింపునకు కార్యాచరణ

- నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.

### రెండు దశాబ్దాలుగా ఎదురుచూపులు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో స్థలాల కేటాయింపు ప్రక్రియ దీర్ఘకాలం నిలిచిపోయిందన్నారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగినప్పటికీ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.

### గతంలో భూమి అప్పగింత

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుందని పొంగులేటి తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8న రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో భూమిని అప్పగించినట్లు గుర్తుచేశారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.

న్యాయ చిక్కులు పునరావృతం కాకుండా..
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి సమీక్షించినట్లు పొంగులేటి వెల్లడించారు. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు మళ్లీ తలెత్తకుండా, చట్టబద్ధంగా స్థలాలు కేటాయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు తమ కుటుంబాలతో గౌరవప్రదంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో స్థలాలు అందించాలన్నది ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.

### జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి అన్నారు. వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశంలో ముందడుగు పడిందని, మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వారి సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## రెండు పరీక్షలకు.. ఒకే తేదీ!

- నవంబర్ 6న టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్ష వాయిదా వేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ఇంజినీరింగ్ అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయొద్దని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. నవంబర్ 6న జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ (సివిల్) పరీక్షను తక్షణమే వాయిదా వేయాలని బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. అదే రోజున ఎస్ఎస్‌సీ జేఈ పరీక్ష కూడా ఉండటంతో వేలాది మంది అభ్యర్థులు రెండు ఉద్యోగ పరీక్షల్లో ఒకదానిని వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

### రెండు పరీక్షలు.. ఒకటే అవకాశం!

ఏళ్ల తరబడి కష్టపడి రెండు పోటీ పరీక్షలకు సిద్ధమైన అభ్యర్థులు ఏదో ఒక పరీక్షకే పరిమితం కావాల్సి వస్తోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో ఎస్ఎస్‌సీ జేఈ పరీక్ష రాసే అభ్యర్థులు తిరిగి తెలంగాణకు చేరుకుని అదే రోజు ఏఈఈ పరీక్ష రాయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పరీక్షల తేదీలను మార్చాలని అభ్యర్థులు పలుమార్లు విజ్ఞప్తి చేసినా టీజీపీఎస్సీ స్పందించకపోవడం బాధాకరమన్నారు.

### మంత్రి లేఖ రాసినా స్పందనేదీ?

పరీక్షల తేదీలను పునఃపరిశీలించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అక్టోబర్ 14నే టీజీపీఎస్సీకి లేఖ రాసిన విషయాన్ని హరీశ్‌రావు ప్రస్తావించారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒడిశా, బిహార్ వంటి రాష్ట్రాల్లో పరీక్షల తేదీలను మార్చినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు.

### యువత భవిష్యత్తును బలి చేయొద్దు

నిరుద్యోగులు ఉద్యోగాలు ఇవ్వకుండా పరీక్షలు వాయిదా వేయాలని కోరడం లేదని, రెండు పరీక్షలు రాసే అవకాశం మాత్రమే అడుగుతున్నారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి బేషజాలకు పోకుండా తక్షణమే జోక్యం చేసుకుని నవంబర్ 6న జరగనున్న ఏఈఈ పరీక్షను వాయిదా వేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి గందరగోళం పునరావృతం కాకుండా ప్రభుత్వం, టీజీపీఎస్సీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కాళేశ్వరం కమీషన్ల కోసమే!

- రూ.37 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు వ్యయం పెంపు: మంత్రి ఉత్తమ్
- సీఎం అసమర్థతతోనే రాష్ట్రంలో నీటి కరువు: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



హైదరాబాద్, నేటిధాత్రి:
కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలు పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. కమీషన్ల కక్కుర్తితోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా మేడిగడ్డకు మార్చారని విమర్శించారు. ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.37 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టు అదే ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్నప్పటికీ ఆ పార్టీ నేతలు ఇంకా సమర్థించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

### రీడిజైన్ పేరుతో భారీగా వ్యయం

సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో రూ.2 వేల కోట్ల అంచనాను రూ.20 వేల కోట్లకు పెంచారని ఉత్తమ్ ఆరోపించారు. భారీ వ్యయంతో ప్రాజెక్టులు నిర్మించినా ఆశించిన ప్రయోజనం కలిగిందా అని ప్రశ్నించారు. జూరాల, దేవాదుల, పాలమూరు--రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను గత ప్రభుత్వం పూర్తిచేసి ఉంటే ప్రస్తుత ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడంలో రాష్ట్రానికి మరింత ప్రయోజనం కలిగేదని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని గత ప్రభుత్వం తెలంగాణ నీటిపారుదల వ్యవస్థను దెబ్బతీసిందని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

### కేసీఆర్ హయాంలో ట్యాంకర్ల అవసరం లేదు

మరోవైపు రాష్ట్రంలో తాగు, సాగునీటి సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్థతే కారణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, కేపీ వివేకానంద ఆరోపించారు. హైదరాబాద్‌లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రజలు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు హైదరాబాద్‌లో ఇలాంటి పరిస్థితులు ఉండేవని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు నిర్మించి తాగు, సాగునీటి అవసరాలు తీర్చడంతో ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి తగ్గిందని తెలిపారు.

### కాంగ్రెస్ పాలనలోనే నీటి కష్టాలు

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో లేని నీటి కొరత కాంగ్రెస్ పాలనలో ఎందుకు ఏర్పడిందని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. నీటిపారుదల వ్యవస్థలపై అవగాహన లేకపోవడం, ముందస్తు చర్యలు తీసుకోకపోవడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని విమర్శించారు. నగర ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం తగిన పరిష్కార చర్యలు చేపట్టడం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రూ.150 కోట్లతో శాశ్వత కరువు నివారణ



- మూడు జిల్లాల్లోని మూడు మండలాల ఎంపిక
- గ్రామసభల్లో ప్రజాభిప్రాయాల మేరకు ప్రణాళికలు: మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రూ.150 కోట్లతో మూడు మండలాల్లో శాశ్వత నివారణ చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్లు వెల్లడించారు. శనివారం సచివాలయంలో వ్యవసాయ, విపత్తు నిర్వహణ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.
మహబూబ్‌నగర్ జిల్లాలో మిడ్జిల్, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉప్పునూతల, నారాయణపేట జిల్లాలో మక్తల్ మండలాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. జాతీయ విపత్తుల నిర్వహణ నిధి సహకారంతో చేపట్టే ఈ ప్రాజెక్టులో వ్యవసాయ శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.
ఎంపిక చేసిన ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు, యువత, రైతులు, కులవృత్తులపై ఆధారపడిన కుటుంబాల అవసరాలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.
ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని, నిధుల వినియోగంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. పనులు పూర్తిచేయడమే కాకుండా కరువు నివారణకు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఎంతమేర ప్రయోజనం చేకూరిందో అంచనా వేయాలన్నారు. సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, వ్యవసాయ శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, డైరెక్టర్ ఎన్.గోపి తదితరులు పాల్గొన్నారు.



## 45 రోజుల్లో సీఎంఆర్ బియ్యం చెల్లించాలి!

- డిఫాల్ట్ మిల్లర్లకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచన
- గడువు దాటితే ఆస్తుల జప్తు.. చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

సూర్యాపేట, నేటిధాత్రి:
డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి బకాయిపడిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను ప్రభుత్వం విధించిన 45 రోజుల గడువులోగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. జీఓ ఎంఎస్ నంబర్ 17 ప్రకారం బకాయి బియ్యాన్ని సన్న బియ్యం రూపంలో అప్పగించాలని, లేదా దానికి సమానమైన మొత్తాన్ని 25 శాతం జరిమానా, 12 శాతం వడ్డీతో కలిపి చెల్లించాలని స్పష్టం చేశారు.
సివిల్ సప్లైస్ కమిషనర్ ఆదేశాల మేరకు అక్టోబర్ 24న కలెక్టర్ అధ్యక్షతన డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం కల్పించిన 45 రోజుల గడువును సద్వినియోగం చేసుకుని బకాయిలు చెల్లించాలని సూచించారు. గడువులోగా చెల్లించని మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రెవెన్యూ రికవరీ చట్టం--1864 ప్రకారం ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు.

### ఆస్తుల వివరాల సేకరణ

బకాయిలు చెల్లించని మిల్లులను జిల్లా పౌరసరఫరాల అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందం ఇప్పటికే సందర్శిస్తోంది. మిల్లు యజమానులు, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ ప్రభాకర్, అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వి. మోహన్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్లు, టాస్క్‌ఫోర్స్ బృందం పాల్గొన్నారు.

### సమావేశం అనంతరం బకాయి చెల్లింపు

సమీక్ష ముగిసిన వెంటనే ధనలక్ష్మి రైస్ మిల్లు యజమాని గంగిరెడ్డి ఆదినారాయణరెడ్డి తన బకాయి మొత్తాన్ని పూర్తిగా చెల్లించారు. చెల్లింపునకు సంబంధించిన చెక్కును జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ వి. శ్రీధర్‌రెడ్డికి అందజేశారు.

## ఎఫ్ఎంజీలకు రూ.5 వేలేనా?

### రాజస్థాన్‌లో 15 రోజుల్లో జీవో.. తెలంగాణలో ఎందుకీ జాప్యం?



హైదరాబాద్, నేటిధాత్రి:
సుప్రీంకోర్టు ఆదేశాలున్నా ఎఫ్ఎంజీ వైద్యులకు రూ.29 వేలకు బదులు రూ.5 వేలే ఇస్తున్నారని వైద్యులు ఆరోపించారు. కోఠిలోని డీఎంఈ కార్యాలయం ఎదుట 15 రోజులుగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో 15 రోజుల్లోనే జీవో ఇచ్చారని, తెలంగాణలోనూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే రూ.10 వేల జరిమానా!

## మర్రిగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం...

**చందుర్తి, నేటిధాత్రి:** గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని మర్రిగడ్డ గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఒక్కో దుకాణానికి రూ.10,000 జరిమానా విధించడంతో పాటు సంబంధిత శాఖల ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ దూది మనీషా--శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ పరిధిలో ఎక్కడా





బెల్ట్ షాపులు నిర్వహించకూడదని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. అనుమతులు లేకుండా మద్యం విక్రయించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. 2026 నవంబర్ 1వ తేదీలోగా గ్రామంలోని బెల్ట్ షాపులన్నింటినీ పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. గడువు ముగిసిన తర్వాత కూడా నిబంధనలను ఉల్లంఘిస్తూ బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఒక్కో దుకాణానికి రూ.10,000 చొప్పున జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా సంబంధిత ఎక్సైజ్, పోలీస్ శాఖలకు ఫిర్యాదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా చూస్తామని గ్రామ పంచాయతీ పాలకవర్గం హెచ్చరించింది.

# వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి 14 కోట్లు ప్రతిపాదనలు

## మొదటి విడతగా 10 కోట్లు పరిపాలన అనుమతులు....

**వనపర్తి నేటిధాత్రి:** తిరుమలయ్య గుట్టను పర్యటక కేంద్రంగా ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనిఎమ్మెల్య తూడి మేగారెడ్డి చెప్పారు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి పనులకు 14 కోట్లకు ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే తెలిపారు మొదటి విడతగా 10 కోట్ల మంజూరుఅయినా యని వనపర్తి లో తిరుమలనాథ స్వామి దేవాలయం తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు బుద్ధారం ఆంజనేయ



స్వామి అభివృద్ధి గణపురం చెరువు సుందరీకరణ బోటు ఏర్పాటు వెల్టూరు వేణుగోపాలస్వామి ఆ ఆలయం అభివృద్ధి శ్రీరంగాపురం రంగసముద్రం అభివృద్ధి పర్యాటక కేంద్రంగా ఏర్పాటు వనపర్తి లో గ్రంథాలయం అభివృద్ధి చినగుంటపల్లి గుండ్ల చెరువు సుందరీ కరణ అభివృద్ధి పనులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీహరి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవికి ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు 2026 జి ఓ ఆర్ టి నే శీ 313 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింద ని ఎమ్మెల్యే చెప్పారు

# మూడు దశాబ్దాల విశ్వవిద్యాలయ సేవకు గుర్తింపు ఏది?

## కొత్త నియామకాలకు ముందు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు న్యాయం జరగదా?

**కేయూ క్యాంపస్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో గత మూడు దశాబ్దాలుగా విద్యాబోధన, పరిశోధన, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జీవితాల్లో నేడు ఒక ప్రశ్నార్థకం నెలకొంది. ఇన్ని సంవత్సరాల సేవకు ప్రతిఫలం ఏమిటి? విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన అధ్యాపకుల భవిష్యత్తుకు భరోసా ఎవరు కల్పిస్తారు? రాష్ట్రంలో విశ్వవిద్యాలయ అధ్యాపక నియామకాల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఉన్నత విద్యారంగంలో ఒక కీలకమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది. కొత్త నియామకాలను చేపట్టడం తప్పు కాదు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం అత్యవసరమే. అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతే. అయితే, అదే సమయంలో దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సేవలందించిన కాంట్రాక్ట్ అధ్యాపకుల భవిష్యత్తును కూడా ప్రభుత్వం బాధ్యతతో పరిగణించాల్సిన అవసరం లేదా?

**నియామకాలు స్వాగతించదగినవే... కానీ న్యాయం మాటేమిటి?** విశ్వవిద్యాలయాల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం స్వాగతించదగిన పరిణామం. అయితే కొత్త నియామకాల ప్రక్రియ ప్రారంభమవుతున్నప్పుడు, ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంబంధించిన సమస్యలను కూడా సమాంతరంగా పరిష్కరించే ప్రయత్నం జరగాలి. కొత్త ఉద్యోగార్థులకు అవకాశాలు కల్పించడం ఎంత ముఖ్యమో, ఇప్పటికే దశాబ్దాలుగా సేవలందించిన అధ్యాపకుల సమస్యలను న్యాయబద్ధంగా పరిశీలించడం కూడా అంతే ముఖ్యం. ప్రస్తుత నియామక ప్రక్రియలో తమ భవిష్యత్తుకు సంబంధించి ఎలాంటి స్పష్టమైన హామీ లేదా పరిష్కార మార్గం కనిపించడం లేదని కాంట్రాక్ట్ అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తే, ప్రభుత్వం దానిని గంభీరంగా పరిగణించాలి. వారి అర్హతలు, నియామక విధానం, దీర్ఘకాలిక సేవ, వర్తించే చట్టాలు, న్యాయస్థానాల తీర్పులను పరిగణనలోకి తీసుకుని స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. ఇది కొత్త అభ్యర్థులకు వ్యతిరేకంగా నిలబడే పోరాటం కాదు. ఇది రెండు వర్గాల ప్రయోజనాలను సమతుల్యం చేస్తూ, న్యాయం సాధ్యమయ్యే మార్గాన్ని అన్వేషించాల్సిన సందర్భం.

**ప్రభుత్వాల హామీలు -- ఆచరణలో ఏమైంది?** ప్రభుత్వాలు మారుతాయి. పాలకులు మారుతారు. ఎన్నికల సందర్భంగా ఉద్యోగుల సమస్యలు, కాంట్రాక్ట్ సిబ్బంది భవిష్యత్తు, సేవల గుర్తింపు వంటి అంశాలు చర్చకు వస్తుంటాయి. కానీ ఆ హామీలు ఆచరణలో ఎంతవరకు అమలవుతున్నాయన్నది ప్రజలు ప్రశ్నించాల్సిన అంశం. తెలంగాణలో విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల విషయంలో గత ప్రభుత్వాలు ఏమి హామీ ఇచ్చాయి? ప్రస్తుత ప్రభుత్వం వారి సమస్య పరిష్కారం కోసం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుంది? కొత్త నియామకాలకు ముందు వారి సమస్యను పరిష్కరించడానికి ఏదైనా కార్యాచరణ ఉందా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. హామీలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, చట్టపరమైన పరిమితులను గౌరవిస్తూ ఆచరణ సాధ్యమైన విధాన నిర్ణయాలుగా మారాలి.

**ఇది ఉద్యోగుల సమస్య మాత్రమే కాదు -- విశ్వవిద్యాలయాల భవిష్యత్తు కూడా!** విశ్వవిద్యాలయాలు భవనాలతో, ప్రయోగశాలలతో, నియామకాలతో మాత్రమే అభివృద్ధి చెందవు. వాటి అభివృద్ధికి అధ్యాపకుల అనుభవం, బోధనా నైపుణ్యం, పరిశోధనా దృక్పథం, విద్యార్థులతో ఏర్పడిన అనుబంధం కూడా కీలకం. సుదీర్ఘకాలం పనిచేసిన అధ్యాపకుల భవిష్యత్తు అనిశ్చితిలో ఉంటే, అది వారి వ్యక్తిగత జీవితాలపైనే కాకుండా విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగ భద్రత, సంస్థాగత స్థిరత్వం, అధ్యాపకుల మనోధైర్యం వంటి అంశాలపై కూడా ప్రభావం చూపవచ్చు. అందువల్ల ఈ సమస్యను కేవలం కొంతమంది ఉద్యోగుల డిమాండ్‌గా కాకుండా, ఉన్నత విద్యా వ్యవస్థలో బాధ్యతాయుతమైన ఉపాధి విధానం అవసరమనే కోణంలో చూడాలి. ముప్పై సంవత్సరాల సేవ అనేది కేవలం క్యాలెండర్‌లో గడిచిన కాలం కాదు. అది వేలాది తరగతులు, లక్షలాది బోధనా గంటలు, విద్యార్థుల జీవితాల్లో నాటిన జ్ఞానపు విత్తనాలు, ఒక సంస్థ అభివృద్ధికి చేసిన నిరంతర కృషి. ఆ సేవకు గుర్తింపు ఇవ్వడం అంటే తప్పనిసరిగా చట్టపరమైన విధానాలను పక్కనపెట్టి నియామకాలు చేయడం కాదు. అర్హతలు, చట్టాలు, న్యాయసూత్రాలకు అనుగుణంగా వారి సమస్యను పరిష్కరించేందుకు నిజాయితీతో కూడిన ప్రయత్నం చేయాలి. డాక్టర్ తండు నాగయ్య కాకతీయ యూనివర్సిటీ




**మూడు దశాబ్దాల సేవకు విలువ లేదా?** ఒక అధ్యాపకుడు తన జీవితంలో అత్యంత విలువైన సంవత్సరాలను విశ్వవిద్యాలయానికి అంకితం చేశాడనుకుందాం. తరగతి గదిలో విద్యాబోధన చేశాడు. విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాడు. పరీక్షల నిర్వహణలో పాల్గొన్నాడు. పరిశోధనలకు సహకరించాడు. ఎన్నో తరాల విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడంలో తన వంతు పాత్ర పోషించాడు. కానీ అదే అధ్యాపకుడు తన ఉద్యోగ భవిష్యత్తు గురించి నేటికీ అనిశ్చితిలో జీవించాల్సి వస్తే, అది కేవలం ఒక ఉద్యోగ సమస్య మాత్రమే కాదు. అది ఉన్నత విద్యా వ్యవస్థలో దీర్ఘకాలిక సేవకు ఇచ్చే గుర్తింపు గురించి ఆలోచించాల్సిన అంశం. ముప్పై సంవత్సరాల అనుభవం ఉన్న అధ్యాపకుడి జీవితంలో స్థిరత్వం, కుటుంబ భద్రత, పదవీ విరమణ అనంతర భవిష్యత్తు వంటి అంశాలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అటువంటి సమయంలో తన భవిష్యత్తుపై స్పష్టత లేకుండా పనిచేయాల్సి రావడం ఎంతటి ఆందోళనకు దారితీస్తుందో సమాజం అర్థం చేసుకోవాలి. ఇప్పటికి 35 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ మరణించారు, వారి కుటుంబాలకు మాత్రం ఎలాంటి న్యాయం జరగలేదు.

**రెగ్యులరైజేషన్‌పై స్పష్టమైన విధానం అవసరం....** కాంట్రాక్ట్ అధ్యాపకులందరినీ ఒకే విధంగా రెగ్యులరైజ్ చేయడం చట్టపరంగా సాధ్యమేనని ముందుగానే నిర్ణయించలేం. నియామకాల నేపథ్యం, అర్హతలు, వర్తించే చట్టాలు, న్యాయస్థానాల తీర్పులు వంటి అంశాలు పరిశీలించాల్సి ఉంటుంది. అయితే ఈ అంశాలు ఉన్నాయనే కారణంతో వారి సమస్యను నిరవధికంగా వాయిదా వేయడం కూడా సముచితం కాదు. ప్రభుత్వం ముందుగా ఒక సమగ్ర సమీక్ష చేపట్టాలి. అర్హులైన దీర్ఘకాలిక కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలను ఎలా పరిగణించాలి? వారికి చట్టబద్ధంగా ఏ విధమైన రక్షణ లేదా ప్రయోజనాలు కల్పించవచ్చు? ప్రస్తుత నియామక ప్రక్రియలో వారి పరిస్థితిని ఎలా పరిగణనలోకి తీసుకోవచ్చు? అనే అంశాలపై నిపుణుల కమిటీ లేదా సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కార మార్గాన్ని ప్రకటించాలి.

# ఓటు బచావో.. దేశ్ బచావో

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన మాదిగ హక్కుల దండోరా నేతలు
## నవంబర్ 1న ఢిల్లీ రామ్‌లీలా మైదానానికి మాదిగలు భారీగా తరలిరావాలి
## రేవంతన్న పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో పాల్గొనాలి

**హనుమకొండ, నేటిధాత్రి:** 'ఓటు బచావో.. దేశ్ బచావో?ఆ నినాదంతో నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి మాదిగలు, దళితులు, బహుజనులు భారీ సంఖ్యలో తరలిరావాలని మాదిగ



హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

**ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు బాధాకరం...** దళితులు ఓట్లు వేయడం వల్లే కేసీఆర్ గెలిచారంటూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. దళిత సమాజాన్ని కించపరిచేలా మాట్లాడటం



బాధ్యతాయుతమైన నాయకుడికి తగదన్నారు. స్వేరో కమాండ్‌మెంట్స్, నీతి, నిజాయితీ గురించి మాట్లాడిన ప్రవీణ్ కుమార్ ప్రస్తుతం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రభావంతో మాట్లాడుతున్నారనే భావన కలుగుతోందని పేర్కొన్నారు. దళితుల పక్షాన నిలబడకపోయినా, వారిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవు పలికారు.

**హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రభాకర్....** మాదిగ హక్కుల దండోరా హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా వక్కల ప్రభాకర్‌ను నియమించినట్లు రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జులుగా పులి శ్రీనివాస్, కొట్టె రమేష్, కొట్టె రాజు, గబ్బెట సుధాకర్ తదితరులను నియమించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కొమ్ముల బాబు చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, ఓటు హక్కును పరిరక్షించేందుకు ఢిల్లీలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి మాదిగలు, దళితులు, బహుజనులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రామకృష్ణ, సునీల్ మాదిగ పునరుద్ఘాటించారు.

# పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

## నవంబర్ 6 చివరి గడువు.. అర్హులైన గ్రాడ్యుయేట్లంతా నమోదు చేసుకోవాలి...
## నాయకులు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ దిశానిర్దేశం...

**వరంగల్, నేటిధాత్రి:** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ తప్పనిసరిగా తమ పేర్లను నమోదు






చేసుకోవాలని కోరారు. కేఎల్ఎన్ కన్వెన్షన్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 1, 2, 65, 66 డివిజన్లు, హసన్‌పర్తి గ్రామీణ మండలానికి చెందిన నాయకులు, 100 ఓట్ల బాధ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అరూరి రమేష్ పాల్గొన్నారు. అలాగే ఐనవోలు మండల పరిధిలోని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులను గుర్తించి, కొత్త ఓటర్ల నమోదు పెద్ద సంఖ్యలో జరిగేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదు ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలని, అర్హులెవరూ నమోదు ప్రక్రియకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గడువులోగా నమోదు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాల్లో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి మసూద్‌తో పాటు సంబంధిత డివిజన్లు, హసన్‌పర్తి, ఐనవోలు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుబంధాల పండుగ విజయదశమి..

## ఆత్మీయతకు ప్రతిరూపం సోమిరెడ్డి..
## నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి..
## తెల్లాపూర్ అభివృద్ధికి మరింత కృషి చేయాలి..
## తెలంగాణ ఉద్యమకారుడు మేకల మల్లేష్ యాదవ్





**రామచంద్రపురం, నేటిధాత్రి:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కేసీఆర్ నగర్ ఫేజ్--2కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు మేకల మల్లేష్ యాదవ్ శనివారం తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడుమల్లేపల్లి సోమిరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. మేకల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. మల్లేపల్లి సోమిరెడ్డి ఆ భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెల్లాపూర్ ప్రజలతో



ఆయనకు ఉన్న అనుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రాంత అభివృద్ధికి మరింత అంకితభావంతో కృషి చేయాలని కోరుకున్నారు. ప్రజల మన్ననలు పొందుతూ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ నగర్ ఫేజ్--2 బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో కలెక్టర్ సత్యశారద పర్యటన



## ఉపాధి హామీ పనుల పరిశీలన.. ఎల్‌నినో ప్రభావంపై కార్మికులకు అవగాహన

**వర్ధన్నపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ సత్యశారద క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, కార్మికులకు పలు సూచనలు చేశారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులు, సంభవించే నష్టాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా భవనం, సామూహిక పారిశుధ్య సముదాయ పనులను పరిశీలించారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈఓ, పీడీ, ఎంపీడీఓ వెంకటరమణ, స్థానిక సర్పంచ్ కొడగాని సునీత రాజేష్ ఖన్నా, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐకి అంబేద్కర్ సంఘం నాయకుల శుభాకాంక్షలు



**వర్ధన్నపేట, నేటిధాత్రి:** వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి. ప్రవీణ్‌ను తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జన్ను నరసయ్య, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి తాటికాయల వివేకానంద, చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ బెల్లం కుమార్‌స్వామి పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపన

**హనుమకొండ, నేటిధాత్రి:** హనుమకొండ హంటర్ రోడ్డులోని గౌడ భవన్ ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, తీగల లక్ష్మణ్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపి గౌడ్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన



నిర్వహణ కమిటీ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, మార్క రవి గౌడ్, రంజిత్ గౌడ్, కిరణ్ గౌడ్, శరత్ చంద్ర గౌడ్, వెంకటస్వామి గౌడ్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ ప్రవీణ్‌కు కౌన్సిలర్ వాణి కుమారస్వామి సన్మానం

**వర్ధన్నపేట, నేటిధాత్రి:** వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి. ప్రవీణ్‌ను 12వ వార్డు కౌన్సిలర్ తిరుపెల్లి వాణి కుమారస్వామి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు



తెలిపారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు కృషి చేస్తూ వర్ధన్నపేటకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షుడు నారెల్లి కమలాకర్, కుక్కల రాకేష్, చిదురాల కుమారస్వామి, పూజారి రాజు, వెంకట్, నర్సు, ఎల్లస్వామి తదితరులు పాల్గొని నూతన ఎస్ఐకి అభినందనలు తెలిపారు.

# డీసీ తండాలో నూతన టిఫిన్స్ అండ్ మీల్స్ రెస్టారెంట్ ప్రారంభం

**వర్ధన్నపేట, నేటిధాత్రి:** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీ తండా వద్ద హెచ్‌పీ పెట్రోల్ బంకు పక్కన ఆంగోత్ పాల్‌సింగ్‌కు చెందిన నూతన టిఫిన్స్ అండ్ మీల్స్ రెస్టారెంట్‌ను బీఆర్ఎస్ పార్టీ మూడో డివిజన్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 11వ డివిజన్ కౌన్సిలర్ సిలివేరు కుమారస్వామి యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, అంగోతు బిక్షపతి, భూక్యా రామ్ తదితరులు పాల్గొన్నారు. రెస్టారెంట్ నిర్వాహకుడు ఆంగోత్ పాల్‌సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# Yogi Adityanath to lead UP once again!

## Union Home Minister Bandi Sanjay with Neti Dhathri






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- Union Minister Bandi Sanjay expresses firm confidence
- Surveys indicate a clear trend
- 66.2% of the public supports 'Bulldozer Baba'
- Only 24.4% support Akhilesh Yadav
- A shift in the sentiment of Muslim voters
- Law and order, along with infrastructure development, work in Yogi's favor
- Unemployment could be a potential challenge
- The 'Cockroach' movement might have some impact
- Favorable winds for the NDA in the crucial Western UP region
- BJP has already established a foothold in Rampur, the stronghold of Azam Khan
- BJP campaigns that an SP-led government would inevitably bring lawlessness and 'goonda' (thug) rule
- Growing discontent with Akhilesh among Muslim voters
- MIM likely to split the Muslim vote

Neti Dhathri, Hyderabad :
Union Minister of State for Home Affairs, Bandi Sanjay, has asserted that the BJP, under the leadership of Yogi Adityanath, is certain to return to power in the upcoming 2027 Uttar Pradesh Assembly elections. Several recent surveys align with this view, projecting strong prospects for the BJP-led NDA alliance to retain power in UP. Meanwhile, Akhilesh Yadav, leader of the opposition Samajwadi Party (SP), is intensifying his grassroots campaign in an effort to mount a strong challenge. According to surveys conducted by various national media outlets and agencies in October 2026, the BJP appears to hold a clear lead in the state. The survey, released on October 16, 2026, indicates that if elections were held today, 66.6% of voters would support the BJP-led NDA alliance. Furthermore, 66.2% of respondents expressed a preference for Yogi Adityanath to continue as the next Chief Minister. Projections from several surveys—widely circulated online—suggest that the BJP could win approximately 256 out of the 403 seats in the Uttar Pradesh Legislative Assembly, potentially securing a comfortable majority to form the government for a third consecutive term. A majority of the survey participants attributed the BJP's strength to the improvements in law and order, the development of infrastructure, and the governance policies implemented during Yogi Adityanath's administration.

### Opposition Alliance Takes a High- Stakes Approach

Buoyed by the momentum from the Lok Sabha elections, the Samajwadi Party (SP) is treating the 2027 elections as a matter of high prestige. The opposition alliance, led by Akhilesh Yadav, is mounting a formidable challenge. According to surveys from October 2026, the SP-Congress alliance has garnered 26.4% support. In the race for Chief Minister, Akhilesh Yadav stands in second place with 24.4% backing. Political analysts estimate that the SP-led alliance could secure between 135 and 170 seats. Akhilesh Yadav is primarily focusing on the issue of unemployment in the state. In a statement to the media on October 23, 2026, he asserted that jobs for the youth would only be possible if Yogi Adityanath is unseated, emphasizing that they are grounding their struggle in on-the-ground realities rather than mere dreams. The opposition alliance is concentrating on strengthening its booth-level machinery and addressing local issues to mount a strong challenge against the ruling party.

### Yogi Remains Unchallenged

While current surveys indicate that Yogi Adityanath holds an unassailable lead, critical issues such as unemployment could potentially influence the voters' verdict. In the coming months, the selection of candidates, regional equations, and the strategies of various alliances will bring greater clarity to the political landscape. Meanwhile, some observers anticipate that the movement led by the 'Cockroach Janata Party' (CJP)—along with broader concerns raised by the opposition—could influence the upcoming assembly elections. However, there are varying opinions on the extent to which this might alter the final electoral outcomes. The movement primarily focuses on issues such as youth unemployment, examination paper leaks, and electoral reforms. In a large state like Uttar Pradesh, there is a significant number of young voters; political analysts believe that if this demographic remains deeply dissatisfied with the unemployment situation, it could pose a challenge for the ruling BJP in the upcoming assembly elections. Samajwadi Party leader Akhilesh Yadav has openly extended his support to this movement, incorporating the issues of unemployment and educational reform—raised by the CJP—into his own campaign agenda. A recent meeting in Lucknow between CJP representative Ashutosh Ranka and Akhilesh Yadav has become a subject of discussion within political circles. The opposition is making concerted efforts on the ground to translate this youth frustration into votes. It should be noted, however, that the CJP is not a political party that contests elections directly; rather, it functions as a 'pressure group.' According to political analysts, the CJP's influence is currently strongest in urban areas. There is no booth-level machinery for this in rural areas. While this movement may not be able to completely dismantle the BJP's vote bank in the 2027 state elections, it is believed that by fueling public discontent with government policies, it could evolve into a major challenge by the time of the 2029 general elections.

### The Unassailable Charisma of "Bulldozer Baba"

The "Jantar Mantar 2.0" protests—organized in Delhi in October 2026 by opposition parties and the CJP, demanding the resignation of the Chief Election Commissioner—have undoubtedly intensified the political climate in Uttar Pradesh. It remains to be seen, however, how effectively the BJP will withstand this pressure, given the strong organizational structure of Yogi Adityanath's government and its reputation for maintaining law and order.In the politics of Uttar Pradesh, the moniker "Bulldozer Baba," bestowed upon Chief Minister Yogi Adityanath, has evolved into a powerful brand representing his unassailable political charisma. He earned this identity by deploying bulldozers to demolish the properties of criminals, mafia syndicates, and those involved in illicit activities. The "zero-tolerance" policy adopted by the Yogi administration against "mafia raj" and hooliganism has bolstered public trust in him. His firm decisions regarding the protection of women and the safety of the general public have solidified a core vote bank for the BJP. Beyond Uttar Pradesh, BJP leaders are extensively leveraging the 'bulldozer model'—associated with Yogi Adityanath—in election campaigns across states like Madhya Pradesh, Rajasthan, and Maharashtra. According to a recent News18 mega-survey (as of October 2026), 66.2% of voters in Uttar Pradesh have expressed their preference for Yogi Adityanath to continue as Chief Minister, a testament to the strength of his charisma. This appeal has been further bolstered not only by the 'bulldozer action' but also by development initiatives, such as the construction of expressways and the successful attraction of investments. While the 'bulldozer charisma' has become a potent asset for the ruling party, it has also sparked intense legal and political controversy. The Supreme Court has strongly criticized the demolition of homes without prior notice or adherence to due legal process. Judicial restrictions imposed on such unauthorized demolitions have, to some extent, acted as a brake on the Yogi government's strategy. Meanwhile, the Samajwadi Party—led by Akhilesh Yadav—along with the Congress and other opposition parties have denounced the 'bulldozer policy' as unconstitutional. They are campaigning by claiming that this is an attack targeting a specific community. Despite challenges in the state—such as unemployment and unrest among the youth—Yogi Adityanath's image as a tough, incorruptible ruler—often referred to as "Bulldozer Baba"—serves as a protective shield for him on the ground. This charisma is set to become the BJP's greatest asset in securing a victory in the upcoming 2027 elections.

### Support for Yogi's tough stance

It is unclear how much enthusiasm was generated within the opposition ranks by Akhilesh Yadav's slogan—that if his party comes to power in 2027, they will run an "electoral bulldozer" over the forces that backed Yogi. However, surveys indicate that the majority of voters are largely indifferent to the opposition's concerns and, in fact, support Yogi's firm approach. When the opposition attacks the "bulldozer" image, BJP leaders—such as Keshav Prasad Maurya—counter by warning the public that an opposition victory would lead to a return of the old "Gunda Raj" (rule of criminals) and lawlessness. This narrative effectively diminishes the impact of the opposition's concerns. Furthermore, Yogi Adityanath's retort—that operating a "bulldozer" requires both courage and intellect, qualities he implies Akhilesh Yadav lacks (suggesting that Akhilesh would instead bow down to criminals)—has further solidified his image as a "strong leader" in the eyes of the public. The majority of the public, who favor a stern approach toward criminals, pay little heed to the criticisms raised by the opposition. However, those who have been subjected to unlawful demolitions, along with voters who oppose the government, find themselves in agreement with Akhilesh Yadav's arguments. Consequently, while this "bulldozer politics" may not be enough to decisively swing the entire vote in one direction in the 2027 elections, it is playing a pivotal role in polarizing society into two distinct political camps.

### Dissatisfaction with Akhilesh

Muslim voters, who make up nearly 20% of Uttar Pradesh's population, are set to become a highly decisive force in the upcoming 2027 assembly elections. In the 2022 assembly elections, approximately 75% to 80% of Muslim voters extended their unequivocal support to the Samajwadi Party. Following the success of the SP-Congress alliance in the 2024 Lok Sabha elections, Muslim voters firmly believe that this coalition is the only one capable of defeating the BJP. A majority of these voters intend to cast their ballots for this alliance in 2027 as well, aiming to prevent a split in the vote. Meanwhile, the Muslim community harbors deep dissatisfaction, feeling that the "bulldozer model" employed by the Yogi Adityanath government disproportionately targets their community. Akhilesh Yadav and the Congress, who stand in opposition to this, are seeking their own protection through mutual support. While Muslim voters on the ground largely favor the Samajwadi Party (SP), some Muslim religious leaders and intellectuals have raised objections regarding certain political strategies adopted by Akhilesh Yadav. There is growing discontent among some who feel that, in an effort to avoid alienating Hindu voters, Akhilesh Yadav remains silent on issues concerning the Muslim community—such as disputes over mosques, the hijab, or restrictions on offering Namaz—choosing instead to focus solely on the "PDA" (an acronym representing backward and marginalized sections) slogan. Some religious leaders have voiced concerns that Muslims are being reduced to a mere "vote bank" and are not receiving recognition commensurate with their population size. In October 2026, the minority wing of the Congress party firmly demanded that at least 100 seats within the alliance be allocated to Muslim candidates. Furthermore, there are demands that Akhilesh Yadav should designate a Muslim leader from his party as a Deputy Chief Minister or as the party's Chief Ministerial candidate.

### MIM Could Spell Trouble for Akhilesh

Asaduddin Owaisi, leader of the All India Majlis-e-Ittehadul Muslimeen (AIMIM), is preparing to contest 200 seats in the upcoming elections—either independently or in an alliance with other smaller parties. Speaking in Rampur in October 2026, Owaisi declared, "We do not accept the Nehru, Gandhi, or Yadav families as our leaders," urging Muslim youth to rise independently. While Owaisi's speeches resonate with the Muslim youth, there is a strong, prevailing fear among ordinary Muslim voters that casting a ballot for the MIM could split the opposition vote, indirectly facilitating a victory for the BJP. Meanwhile, there is deep sympathy among Muslims in Western Uttar Pradesh for senior leader Azam Khan—who holds significant influence within the community—given his current imprisonment and the legal challenges faced by his family. Although some perceive that Akhilesh Yadav has not fully stood by Azam Khan's family, it remains likely that, for the sake of political expediency, they will ultimately turn to the SP-Congress alliance.

### Opposition to Azam Khan among Muslim intellectuals

Intellectuals and religious leaders within the Muslim community have strongly criticized Azam Khan for his past controversial actions, abuse of power, and overall conduct. During his tenure, Azam Khan's confrontations with prominent Muslim figures—such as the Shahi Imam of Delhi's Jama Masjid, Syed Ahmed Bukhari—and his use of inappropriate remarks against them, have left a deep sense of dissatisfaction within the Muslim community. Maulana Shahabuddin Razvi, a prominent Sufi religious leader from Bareilly, has openly stated that "Muslims no longer listen to Azam Khan, and he has brought no benefit to the community." Some believe that the unlawful activities allegedly carried out by Azam Khan's family have damaged the image of the Muslim community. It is noteworthy that the BJP achieved a historic victory in the Rampur assembly constituency—a stronghold of Azam Khan—during the last by-election. Analysts suggest that a segment of Muslim voters has grown weary of Azam Khan's brand of politics, which has either led to a decline in voter turnout or a shift in support toward the BJP.

### Crucial for Political Equations in Western UP

In the politics of Western Uttar Pradesh, the Jat-Muslim equation serves as a pivotal social force. If the votes of these two communities align, victory becomes easier for any party; however, if they split, the entire political landscape shifts. With the 2027 Assembly elections on the horizon, political equations in Western UP are once again evolving. In the past, following the 'AJGAR' (Ahir, Jat, Gurjar, Rajput) and 'MAJGAR' (incorporating Muslims) frameworks—pioneered by former Prime Minister Chaudhary Charan Singh—Jats and Muslims remained united as a single political bloc for decades. Both communities were interdependent, rooted in an agrarian economy. The 2013 Muzaffarnagar communal riots severely damaged the bond between these two groups, leading to intense Hindu-Muslim polarization and a significant shift of Jat voters toward the BJP. This shift enabled the BJP to achieve a landslide, one-sided victory in the 2014 and 2019 Lok Sabha elections, as well as the 2017 Assembly elections. The farmers' protest against the central government's farm laws (2020–21) has since brought about a new transformation in Western UP. "Bhaichara Sammelans" (brotherhood gatherings), organized jointly by farmer leaders like Rakesh Tikait and Rashtriya Lok Dal (RLD) chief Jayant Chaudhary, helped erase long-standing animosity between the Jat and Muslim communities. In the 2022 Assembly elections, the alliance between the Samajwadi Party—led by Akhilesh Yadav—and the RLD brought Muslim and Jat voters together, securing a significant number of seats for the coalition in Western Uttar Pradesh. With the 2027 elections on the horizon, the political landscape of Western Uttar Pradesh has taken an unexpected turn; the RLD, under Jayant Chaudhary, has parted ways with the Samajwadi Party and joined the ruling NDA coalition. This realignment was further solidified after the central government announced the "Bharat Ratna" for Chaudhary Charan Singh. With the RLD now aligned with the BJP, Jat votes are likely to consolidate once again in favor of the ruling side. However, Muslim voters previously associated with the RLD appear unwilling to accept this alliance, preferring instead to remain with the opposition SP-Congress bloc. The BJP-RLD alliance is now looking to undermine the Samajwadi Party's vote bank in Muslim-majority constituencies across Western Uttar Pradesh by employing non-traditional political strategies. Meanwhile, the recent war of words between Akhilesh Yadav and Jayant Chaudhary—centered on the "chavanni" (25 paise coin) versus "rupee" remark—has further intensified the election campaign in Western Uttar Pradesh. With Jat voters potentially shifting toward the BJP via the RLD, Akhilesh Yadav has introduced a new social equation to counter this trend. To bridge the gap caused by the loss of Jat support in Western UP, the Samajwadi Party is focusing on a "Gurjar-Muslim" coalition. By combining the significant Gurjar and other OBC voter bases—prevalent in districts like Meerut, Ghaziabad, Gautam Buddh Nagar, and Baghpat—with Muslim voters, the SP-Congress alliance is devising strategies to mount a strong challenge against the BJP-RLD coalition.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999